ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 270 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 5 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# వ్యవసాయ భూములకే రైతు భరోసా



- 2 వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, జనవరి 4 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లూ,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉ ంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత

..మిగతా 2లో





# పోలవరంతో భద్రాచలానికి ముప్పు

### పోలవరంపై ఐఐటి హైదరాబాద్ బృందం అధ్యయనం

**బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు**
**గోదావరి బోర్డుకు ఫిర్యాదు చేయాలని సీఎం సూచన**
**ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్, జనవరి 4 (ప్రభాత ఉదయం):** పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని, ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో

..మిగతా 2లో



## నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

### షూరిటీలపై సంతకం చేసిన బన్నీ

**హైదరాబాద్, జనవరి 4 (ప్రభాత ఉదయం):** బెయిల్ మంజూరు కావడంతో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయి పూచీకత్తు సమర్పించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో పూచీకత్తు సమర్పించేందుకు, మేజిస్ట్రేట్ ముందు కొన్ని పత్రాలపై సంతకాలు చేసేందుకు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. రెండు షూరిటీలను, వ్యక్తిగతంగా బాండ్ ను బన్నీ సమర్పించారు. అల్లు అర్జున్

..మిగతా 2లో

# కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్లీ వస్తాయి

**చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం**
**ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది**
**సిఎం చేతకాని తనం బయపడుతోంది**
**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జనవరి 4 (ప్రభాత ఉదయం):** కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సం బంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్

..మిగతా 2లో





## పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు ఆరుగురి మృతి

**చెన్నై జనవరి 4 (ప్రభాత ఉదయం):** తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో భారీ పేలుడు సంభవించింది. సత్తూర్ సమీపంలోని పటాకుల ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పటాకుల పేలుడు ధాటికి కార్మికులు కొన్ని మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. సమీపంలోని ఆరు ఇండ్లు

..మిగతా 2లో



## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

**దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**
**ఆలస్యంగా 250 విమానాల రాకపోకలు**

2



## ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు

**బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ**
**హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం**

2

# తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

**ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన**
**తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు**
**సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే**
**ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి**



**హైదరాబాద్, జనవరి 4 (ప్రభాత ఉదయం):** మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహా సభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని

..మిగతా 2లో

# వ్యవసాయ భూములకే రైతు భరోసా



మొదటి పేజీ తరువాయి...

మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లిన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.



## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

### దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
### ఆలస్యంగా 250 విమానాల రాకపోకలు

**న్యూఢిల్లీ, జనవరి 4 (ప్రభాత ఉదయం):** చలి తీవ్రతకు ఉత్తర భారతం వణుకుతోంది. ఢల్లీ సహా హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో దట్టమైన పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కారణంగా విమాన, రైలు సర్వీసులకు ఆటంకం ఏర్పడిరది. దట్టమైన పొగమంచు కారణంగా ఢల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ జీరోకు పడిపోయింది. దీంతో ఢల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి. ఇక కోల్‌కతా విమానాశ్రయంలో 40 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, ఆగ్రా సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోగా నమోద్కెంది. మరోవైపు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి ఢల్లీకి వచ్చే 50కిపైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. న్యూఢల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (22436) దాదాపు నాలుగు గంటల కంటే ఎక్కువ ఆలస్యంగా నడుస్తోంది. వారణాసి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 14 గంటలు, మరో న్యూఢల్లీ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఎనిమిది గంటల 17 నిమిషాలు, ఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏడు గంటలకు పైగా ఆలస్యంగా నడుస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢల్లీ, నోయిడా, గురుగ్రామ్, లక్నో, ఆగ్రా, కర్నాల్, ఘజియాబాద్, అమృత్‌సర్, జ్కెపూర్ సహా ఇతర ప్రాంతాల్లోని ప్రధాన నగరాల్లో దృశ్యమానత దారుణంగా పడిపోయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలు చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.



## పోలవరంతో భద్రాచలానికి ముప్పు

మొదటి పేజీ తరువాయి...

సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

## పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు ఆరుగురి మృతి

మొదటి పేజీ తరువాయి...

ధ్వంసమయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడిరచారు. ముగ్గురి మృతదేహాలను వెలికితీశామన్నారు. కాగా, గతేడాది అక్టోబర్‌లో కూడా తిరువూరు జిల్లాలోని ఓ పటాకుల గోడౌన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. వారిలో 9 నెలల చిన్నారి కూడా ఉన్నది. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు ధాటికి 10 ఇండ్లకుపైగా ధ్వంసమయ్యాయి. పేలుడు శబ్దానికి ప్రజలు భయంతో పరుగులు తీశారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

మొదటి పేజీ తరువాయి...

పర్సనల్ మేనేజర్ మరొక షూరిటీ ఇచ్చారు. అల్లు అర్జున్ వెంట ఆయన మావయ్య చంద్రశేఖర్ రెడ్డి, ఉన్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈలోపు రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును అల్లు అర్జున్ ఆశ్రయించారు. ఓవైపు పోలీసుల తరపు న్యాయవాదులు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. బన్ని తరపు న్యాయవాదులు మాత్రం బెయిల్ కోసం గట్టిగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరకు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేసింది. దీంతో షూరిటీస్ సమర్పించేందుకు అల్లు అర్జున్ కోర్టుకు చేరుకున్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్లీ వస్తాయి

మొదటి పేజీ తరువాయి...




పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మి ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్



### గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
### గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
### గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 4 (ప్రభాత ఉదయం):** వెనకబడిన వర్గాల్కెన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడిరచారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడిరచారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడిరచారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడిరచారు.



## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం


మొదటి పేజీ తరువాయి...

నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి: కేటీఆర్

హైదరాబాద్, జనవరి 4 (ప్రభాత ఉదయం): అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాక్కులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత విషం చిమ్మినా.. తెలంగాణ దాహం తీరుస్తోంది మన కాళేశ్వరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లన్నసాగర్ వద్దని నిరాహార దీక్షలు మీరు చేసినా నేడు మహనగర దాహార్తి తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసినా.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడ్కెనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాకమ్మ కథలు చెప్పావు. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని అబద్ధపు ప్రచారాలు చేశావు.. అధికారం కోసం కాళేశ్వరాన్ని నిందించినా.. నేడు ప్రజల దాహార్తి తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరం అయిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సేవా సంస్థలకు సంపూర్ణ సహకారం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

## విద్య, వైద్య రంగాల్లో ప్రజా ప్రభుత్వం విశేష కృషి
## మహవీర్ అంతర్జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి మల్లు విక్రమార్క

బుద్వేల్, జనవరి4(ప్రభాత ఉదయం) కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా సేవలు అందిస్తు న్న సామాజిక సంస్థలకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్క అన్నారు. శనివారం నగర శివారులోని గగన్పహడ్ లో గల సిటా డెల్ కన్వెన్షన్ లో 30వ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిం చారు. సామాజిక పరివర్తన కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండ మహవీర్ జైన్ సంస్థ పనిచేయడం అభినందనీయమన్నారు. చిన్నారులు. మహిళల సాధికారత కోసం, వైద్య సహకారం అవసరమైన వారికి మహవీర్ సంస్థ ఉచితంగా సేవలు అందించడాన్ని అభినందిస్తున్నానన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కూడా విద్యార్థులు, మహిళలు, వైద్య రంగాలలో విశిష్ఠ కృషి చేస్తుందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా,



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

సామాజికంగా బలోపేతం చేయడానికి ఉచిత బస్సు సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైన ఉ చితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైన ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలి పారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. అందులో బాగంగా మొదటి సంవత్సరం రూ.19వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇప్పటికే స్వయం సహాయక సంఘాలకు అందించినట్లు తెలిపారు. ఇలా ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు పోతున్నామన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ. 5వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచామన్నారు. పది లక్షల వరకు నిరుపేదలకు రూపాయి కూడా చెల్లించకుండ ఉచితంగా వైద్య సహయం అందిస్తున్నట్లు వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం మూలంగా నివాసానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఈ పరిస్థితులు హైదరాబాద్ నగరంలో తలెత్తకుం డ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని, ఇందులో బాగంగా కాలుష్య కారకమైన పరిశ్రమలను హైదరాబాద్ నగరం నుంచి ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలిస్తున్నామని తెలి పారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి పదివేల కోట్లు బడ్జెట్ లో కేటాయించామన్నారు. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుక రాబోతుందని భట్టి మల్లు విక్రమార్క వివరించారు. మాది పీపుల్స్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని ఆయన గుర్తు చేశారు.



## నేడు విద్యుత్ లేని ప్రాంతాలు


రాజేంద్రనగర్, జనవరి 4(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల గగన్ పహాడ్, గోల్డ్ డ్రాఫ్, ఆర్ఇసి, శాతం రాయి, మెట్రో మాల్ విద్యుత్ ఫీడర్ల ప్రాంతాలైన గగన్ పహాడ్ ప్రధాన రహదారి, గ్రామము, సుచిర్ ఇండియా, పాశంబండ, అరంఘర్ పరివార్ డాబా, ఆర్ఇసి, ప్రెస్టేజ్ ప్రాంతం, విఎన్ఆర్, పారిశ్రామిక వాడ, డ్రీమ్ ఇండియా, గోల్డ్ డ్రాప్, బుద్వేల్ స్టేషన్ వెంకటేశ్వర కాలనీ పాటేద్దాం ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసి స్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా హామీ అమలు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

కొత్తకోట, జనవరి 4(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కొనసాగించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆర్ గ్యారంటీల పథకాలను అమలు పరచాలని లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హెచ్చరించారు శనివారం నాడు కొత్తకోట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ ధరణి భూభారతి 2024 పేరు మార్పు చేసిందని గవర్నర్ ఆమోదించిన తర్వాత గెజిట్ ప్రకటించాల్సి ఉంది తర్వాత చట్టానికి రూల్స్ రూపొందించాలి సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని సీఎం ప్రకటించిన భూభారతి చట్టంలోని 23 సెక్షన్ లో ఎక్కడ పేర్కొనలేదని ఆయన అన్నారు రాష్ట్రంలో 16 లక్ష మది కౌలు సాగుదారులు ఆరు లక్షల మంది పట్టాదారు లేకుండా పంటలు వర్తిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం గత వానకాలం యాసంగి పంటలకు ఎకరాకు 7500 ఇస్తామన్న వాగ్దానాన్ని పక్కనపెట్టి రైతులు మళ్ళీ అప్లై చేసుకోవాలని చెప్పడం మరి ఎగవేత కు దారి లాంటిదని ఆయన విమర్శించారు నల్ల చట్టాలను రద్దు చేయాలని 2022 లో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా కనీస గిట్టుబాటు ధర కల్పించేందుకు చట్టం చేస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 25 26 27 28 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని మహాసభలలో ప్రజా సమస్యల పైన చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జి గోపి బాల్ రెడ్డి మండ్లరాజు బొబ్బిలి నిక్సన్ వెంకట రాములు ఎస్ రాజు పరమేశ్వర చారి మేకల ఆంజనేయులు బాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మైనంపల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు

కూకట్‌పల్లి,జనవరి 4 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావును కాంగ్రెస్ నాయకులు కపిల్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనంపల్లి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అందించే పథకాలు ప్రజలకు నూతన సంవత్సర కానుకలుగా చేరుతాయని తెలిపారు. అనంతరం బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సోదరులు ప్రభాకర్ కుటుంబం ఆహ్వానం మేరకు అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈ.వో . హనుమంతరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రిండర్ డేటింగ్ యాప్ ద్వారా ఓ వ్యక్తిని మోసం చేసిన కేసులో ఇద్దరు అరెస్ట్

బుద్వేల్, జనవరి4(ప్రభాత ఉదయం): గ్రిండర్ డేటింగ్ యాప్ ద్వారా 25 సంవత్సరాల వయస్సు గల యువకునికి ఫోన్ చేసి అతని నుంచి రూ.47వేలు దోచుకున్న ఇద్దరు వ్యక్తులను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి..... బహదూర్ పుర కిషన్ బాగ్ ప్రాంతానికి చెందిన షోయబ్ ఖాన్, మహ్మద్ సోహెల్ లు గ్రిండర్ డేటింగ్ యాప్ ద్వారా ఈ నెల 2వ తేదీ అర్థరాత్రి బాధితునికి ఫోన్ చేసి కిషన్ బాగ్ అర్షమహల్ లోనీ ఒక నిర్మాణుష్య ప్రదేశానికి పిలిపించారు. బాదితుడు వచ్చాక అతన్ని డబ్బులు డిమాండ్ చేసి, అతడిని కొట్టి చంపుతామని బెదిరించి రూ.47 వేలను బాదితుని నుంచి ఆన్ లైన్ ద్వారా దోపిడి చేశారు. ఈ విషయమై బాదితుడు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు 24 గంటల లోపు శనివారం నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి ఒక బైక్, రూ.31వేల నగదు, రెండు మోబైల్ ఫోన్లు సీజ్ చేసినారు. నిందితుల అరెస్టు లో సహకరిం చిన సిబ్బందిని అభినందించారు.

## వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ(ఫిషరీస్) డిగ్రీ కోర్సుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఈ నెల 6న స్పాట్ కౌన్సిలింగ్

బుద్వేల్, జనవరి4(ప్రభాత ఉదయం) : వ్యవసాయ, ఉ ద్యాన, వెటర్నరీ (ఫిషరీస్) డిగ్రీ కోర్సుల్లో జనరల్, ప్రత్యేక కోటాలో ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 6వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డి.శివాజీ ఓ ప్రకటనలో తెలిపారు. జనరల్ కోటా లోని సీట్ల భర్తీ కోసం జనవరి 6వ తేదీన ఉదయం 10 గంటలకు రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ కౌన్సిలింగ్ జరుగనుంది. అదే విదంగా ప్రత్యేక కోటా లోని సీట్ల భర్తీ కోసం అదే రోజు మద్యాహ్నం 2 గంటలకు ఆడిటోరియంలోనే కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ శివాజీ తెలి పారు. ఎపిసెట్ 2024లో ర్యాంకులు పొంది ఇది వరకే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరు ఈ కౌన్సిలింగ్ కు హాజరు కావచ్చు అన్నారు. వివిధ కోర్సులోని ఖాళీలు, ఫీజులు తదితర పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్సైట్ www.pjtsau .edu.inలో చూడవచ్చని రిజిస్ట్రార్ డీ.శివాజీ సూచించారు.

## మాత సావిత్రి భాయి జన్మదినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

### సావిత్రిబాయి పూలే మహిళల కోసం చేసినా త్యాగం మరువలేనిది
### కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్



కూకట్‌పల్లి,జనవరి 4 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కుమార్ అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతగా శనివారం బాలానగర్ లోని, శోభన బస్టాండ్ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మట్టే ప్రసన్న కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం, ప్రతి మహిళకు చదువుకోవాలని ఆసక్తిని కల్పించిన సావిత్రిబాయి పూలే మహిళల కోసం చేసినా త్యాగం మరువలేనిదని అన్నారు. మహిళలంటే చులకన భావం, గౌరవం లేని నాటి రోజుల్లోనే శూద్రులతో తోపాటు అగ్రవర్ణ వర్గాల మహిళలకు సైతం విద్యను అందించడానికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే నిజంగా దేశం గర్వించదగ్గ మహిళల్లో ఒకరన్నారు. ఆమె పుట్టిన రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కృతజ్ఞతలు మహిళా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చైతన్య విలాస్ కాలనీ లోని రామాలయం

## నేడు పంచామృత అభిషేకాలు

బుద్వేల్ జనవరి4(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ చైతన్యవిలాస్ కాలనీలో గల శ్రీ సీతారామ చంద్రస్వామీ దేవాలయంలో ఈ నెల 5వ తేదీన ఉదయం 9గం టలకు స్వామీ వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు మురళీ, మహేశ్ లు ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## నేడు రాజేంద్రనగర్‌లో శామల నారాయణ స్వామీ ప్రధమ వర్ధంతి

బుద్వేల్, జనవరి 4 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, విశ్రాంత ఉద్యోగి ఎస్ నారాయణ స్వామీ ప్రధమ వర్ధంతి ని ఆదివారం రాజేంద్రనగర్ లో నిర్వహించనున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12:30 గంటలకు తమ నివాసంలో ప్రధమ వర్ధంతి కార్యక్రమం ఉంటుందన్నారు. బంధువులు, శ్రేయోభిలాషులు హాజరుకావాలని కోరారు.



శామల నారాయణ స్వామీ




## కార్మికులపై అణచివేత విధానాలు వీడాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి4(ప్రభాత ఉదయం)సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల పై అణచివేత విధానాలకు స్వస్తి పలికి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అధికార యంత్రాంగం కృషి చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టాక్ పాయింట్ వద్ద హమాలి కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలో భాగంగా కార్మిక వర్గానికి అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా అబాసు పాలైందని ప్రస్తుత సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె విషయంలో కూడా అటువంటి విదానాలు అనుసరించి,నిరంకుశంగా వ్యవహరించ వద్దని హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం అనుసరించిన ఏక పక్ష విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం కూడా అనుసరించడం బాధాకరమన్నారు. కార్మిక వర్గ పోరాటాల సందర్భంగా సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిరంకుశత్వంతో అధికార యంత్రంగాన్ని అడ్డం పెట్టుకుని కార్మికులపై కక్ష సాధింపు విధానాలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు అధికార యంత్రాంగం బెదిరింపు ధోరణితో కాకుండా ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కోరారు. కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి ఇచ్చిన హామీలకు సంబంధించి జీవోను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, సివిల్ సప్లై యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ, నాయకులు నరేష్, గోవిందు చిన్న,నందకిషోర్, ఆంజనేయులు సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న గద్వాల్ సీఐ టంగుటూరి శ్రీను

గద్వాలప్రతినిధి,జనవరి4(ప్రభాత ఉదయం)ధరూర్ మండలం పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి వారిని శనివారం గద్వాల సీఐ టంగుటూరి శ్రీను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి గద్వాల్ సీఐ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గద్వాల సీఐకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం బహూకరించారు. ఆయన వెంటా ఆలయ ధర్మకర్త సి.గిరిరావు, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సినీనటి డిస్కో శాంతి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 4(ప్రభాత ఉదయం)మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం ప్రముఖ సినీ నటుడు కీర్తిశేషులు శ్రీహరి సతీమణి డిస్కో శాంతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు స్వామివారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయ అన్నదానానికి రూ.5,016 లు ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర రావు, రేపల్లె కేశవర్ధన్ రెడ్డి, సవారన్న తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలతో రావాల్సిన విద్యార్థులు పోస్ట్ మార్టం అవుతున్నారు

### ఏబివిపి తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ





గద్వాల ప్రతినిధి, జనవరి 4(ప్రభాత ఉదయం)రాష్ట్రంలోని గురుకులాలు విద్యార్థుల చావుకేకుల తోటి మార్మోగుతున్నాయని, పట్టాల తోటి రావాల్సిన విద్యార్థులు పోస్టుమార్టంతో శవాలై వస్తున్నారని ఏబివిపి తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ ఆరోపించారు. శనివారం గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే గురుకులాల్లో 49 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని గురుకులంలోని విద్యార్థులకు భద్రత కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కొన్ని గురుకులాల్లో విద్యార్థులు పాము కాటుకు బలయ్యారని మరికొంతమంది ఫుడ్ పాయిజన్ నెపంతో మరణించారని, అధికారుల వేధింపుల వల్ల ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఇ లాంటి సంఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం గురుకులాల పైన ఎలాంటి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు. విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, గురుకులంలోనే విద్యార్థుల ఆత్మహత్య ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంవత్సరంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు సహాయం చేయాలని, గురుకులలో పక్కా మెనును అమలు చేయాలని, గురుకులాలకు పక్కా బిల్డింగ్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామ అని హెచ్చరించారు.. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గణేష్ , ఎస్ఎఫ్ డి కో కన్వీనర్ వెంకటేష్, సభ్యులు అశోక్,లోకేష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ పటేల్, టౌన్ జాయింట్ సెక్రెటరీ మురళి, టౌన్ సోషల్ మీడియా ఇంచార్జ్ సురేష్, నరేష్, నరేష్,శ్రీధర్రెడ్డి టి.నరేష్, సి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫెయిర్






గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి4(ప్రభాత ఉదయం) విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల క్రియేటివిటీ బయట పడుతుందని వారు తెలిపారు. శనివారం గద్వాల ప్రభుత్వ బాలుర ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన , జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనలు నిర్వహించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించి, ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు. వాటికి సంబంధించిన వివరాలను విద్యార్థులు, గైడ్ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గద్వాలలోని అక్షర స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన చాలా రకాల సైన్స్, గణిత ప్రదర్శనలు విద్యార్థులను తల్లితండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



## లక్ష తులసి అర్చన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్

కూకట్‌పల్లి,జనవరి 4 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి లక్ష తులసి అర్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ పటోళ్ల నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాంబశివారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్, ఉమా విజయ్, సోమయ్య పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీవారికి కోటి పుష్పలతో పుష్పాభిషేకం

### గోవిందా నామస్మరణతో మార్మోగిన టీ.టీ.డీ కళ్యాణ మండపము







గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి4(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలోని టీ.టీ.డీ కళ్యాణ మండపంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కళావతి కేశవ్ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు అయిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కోటి పుష్పాభిషేకం మహోత్సవం, స్నపన తిరుమంజనం అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ దంపతులు స్వామి వారికీ రంగురంగుల పుష్పాలతో మంగళ వాయిద్యాల నడుమ స్నపన తిరుమంజనం అభిషేకం,హోమం, పుష్పభిషేకం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ కు చెందిన పండితులు శ్రీనివాస చార్యులు శ్రీవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం చైర్మన్ దంపతులు స్వామి వారి మహా మంగళహారతి,తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు, ప్రజాప్రతినిధులు, భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్ని శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

**ఈ సందర్భంగా చైర్మన్ బిఎస్ కేశవ్ గురుస్వామి మాట్లాడుతూ...**

శ్రీ వెంకటేశ్వర స్వామి శరణాగతి మండల దీక్షలు మాలధారణా స్వీకరించి భక్తి శ్రద్ధలతో 41 రోజుల పాటు పసుపు వస్త్రాలు ధరించి స్వామి వారిని ప్రత్యేక పూజలు, భజనలు నియమనిష్ఠలతో చేస్తారని తెలిపారు. భక్తులు దీక్షలు పూనుకొని వెంకటేశ్వర స్వామి వారిని ధ్యానించడంతో వారి కుంటుబానికి అష్ట ఐశ్వర్యాలు సకల లాభాలు ఆరోగ్యం సిద్ధిస్తుందని చైర్మన్ కేశవ్ తెలిపారు. గద్వాల నియోజకవర్గం ప్రజలకు రైతులు అందరూ ఆయురారోగ్యలతోను అష్టఐశ్వర్యాలతోను ఉండాలని కోరుకుంటూ ఆ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని భగవంతుడుని కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ పూజ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ కమిషనర్ దశరథం ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, గోవిందా స్వాములు,అయ్యప్ప స్వాములు,ఆంజనేయ స్వాములు,శివ స్వాములు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608